## మనిషికి అంగవైకల్యం వుంటే ప్రేమించే మనసుకు వైకల్యం వుంటుందా?

**సంక్రురేత్తిరి నెలట్టిసినారు. ముసలి సూరన్న ముసుగు దన్నిసి తొంగుందామని తొందరగా పరుగెట్టిస్తున్నాడు పడమటింటేపు. రిచ్చా పుల్లిగోడు పడుచుదనం రైలుబండివాగా రిచ్చా బండి స్పీడుగ దౌనులోకి తోలిస్తున్నాడు. రిచ్చాలో కూచోలేవాడు.**

బాడీలో కూచుని బీడీ కాల్చుకుంటూ దమ్ము దమ్ముకీ పెమ్మానందం అనుభగిస్తున్నాడు. ఆకాశంకేసి చూసినాడు. సూరీడు తళతళ్లాడుతున్నాడు. కాని, ఎండలో యెచ్చదనం నేదు.

"నాలుగ్గంటల కారింకా రానేదు. అప్పుడే సందలడి పోనాదేటోస...."

మనసులో అనుకోబోయి పైకి అనేసినాడు పుల్లిగోడు.

ఆడి మాటలు, ఆడి రిచ్చా తమ్మినాయుడిగోడి రిచ్చా కిచ్చిన "డాష్"లో కల్సిపోనాయి. దెబ్బకి రెండు రిచ్చాలూ బోల్తా కొట్టీయాల్సిందే. కాని తమ్మినాయుడుగోడు సడన్ బేకులేసి ఆడిరిచ్చా ఆపీసినాడు. పుల్లిగోడి రిచ్చా రోడ్డుమీద రెండు నిముసాలు గెంతులేసినాది. ఆడు గుబుక్కున రిచ్చాబాడీలోంచి రోడ్డుమీనకి దూకినాడు. బీకీ సైడు కాలవలోకి గిరాటేసినాడు దొల్లుతున్న రిచ్చా యేండిలు బాడు రెండుచేతుల్తో పట్టుకుని బోల్తా కొట్టకుండా ఆపీసినాడు.

"ఏటబ్బిడూ మా జోరుమీదున్నావు?"

తన రిచ్చాకేటీ డామేజీ కాకపోవటం చూసుకున్న తమ్మినాయుడుగోడు, తమాయించుకొని పుల్లిగోణ్ని మాటల్లో దింపబోనాడు.

పుల్లిగోడు మాటాడ్నేదు! ముందు రిచ్చాకేటయినా డామేజీ అయినాదేమోనని జూసినాడు. 'పాచీ' పణ్నేదు. యేండిలు బారు బాగానే ఉన్నాది. చక్రాలు కండిసన్‌లోనే ఉన్నాయి.

"ఏటి మావా! రోడ్డంతా నీదేనను కున్నావేటి?"

కొరకొర జూసినాడు పుల్లిగోడు తమ్మినాయుడికేసి. తమ్మినాయుడు నవ్వేసినాడు. పుల్లిగోడిది వయసు పొగరు. బంగారంనాటి రోడ్డు మీన రిచ్చా రిచ్చా తొక్కుకుంటూ పోనీక బాడీలో కూచుని 'పీట్లు' చేస్తే యేటవుతాది" ఈడిపొగరు, ఈడిపొంకం. ఈడి మెడలో గుదిబండని కట్టేసినామంటే.... ....నా సామిరంగా.... అణిగి పడుంటాడు. పుల్లిగోడి మాటకి జవాబియ్యకుండా తనలో తనే నవ్వేసుకున్నాడు తమ్మినాయుడు.

"ఏయ్! మావా! నిన్నే. రోడ్డు నీ తాతదనుకున్నావేటిచెప్మీ." తనేమో రిచ్చా కండీసన్లో వున్నాదో. లేదో చూసుకుంటుంటే. తీరుబడిగా రోడ్డుపక్కని రిచ్చా ఆపి చుట్ట కాలుస్తూ 'సోద్దెం' చూస్తున్న తమ్మినాయుణ్ని గద్దించినాడు పుల్లిగోడు.

"అబ్బె! నాయల్లుడు పుల్లిగోడికి ఆడి మాంగారు గోకారపు అప్పన్న రాసిచ్చిన జాగీరనుకున్నాన్రా!"

"నోర్మయ్యేస." గోకారపు అప్పన్న పేరినగానే పుల్లిగోడి కోపం నసాళం అంటేసినాది. తమ్మినాయుణ్ని మాట పూర్తి చెయ్యనియ్య లేదు.

"తమ్మినాయుడూ! గోకారపు అప్పన్న ఊసు నాకాడనక. ఆడు నాకు మాంగారు కాడు, నేనాడికి అల్లుణ్ని కాను."....

బనీను జేబులోంచి బీడీ తీసి నోట్లో పెట్టుకుని అగ్గిపెట్టిమ్మని చెయి జాపినాడు పుల్లిగోడు.

తమ్మినాయుడు అగ్గిపెట్టందించినాడు. పుల్లిగోడు బీడీ ముట్టించినాడు. తమ్మినాయుడు చుట్ట నోట్లోంచి బయటకి నాగినాడు. కాండ్రగించి రోడ్డోర ఉమ్మేసినాడు. చుట్టసుతని మునివళ్ళతో కొరికినాడు ఒక దమ్ము నాగినాడు. ఇద్దరూ రిచ్చా లెక్కి పక్క పక్కనే తోల్తా దౌనులోకి పోనిచ్చినారు.

"పుల్లిగా! అప్పన్న సాయెంగా నీ మేనమాంగందా! రేపాడి పిల్లని నువ్వు పెళ్ళాడకపోతావా! ఆడు గౌవార్నమెంటోళ్ళ రోడ్లన్నీ నీకు జాగీర్లకింషిచ్చీ కుండుంటాడా అనీ..." ఆసికం ఆడినాడు తమ్మినాయుడు పుల్లిగోణ్ని. మళ్ళా పుల్లిగోడు రెచ్చిపోనాడు


"ఆ కుంటిదాన్నేను పెళ్ళే ఆడను. అప్పన్నగోడు నాకు జాగీర్లూ ఇయ్యడు. మళ్ళాడు ఈపాలి ఆముక్కెత్తి నాడంటే నీ మెళ్ళిరగదంతాను మావా" తమ్మినాయుణ్ని బెదిరించినాడు.

యెవ్వారం బెడిసిపోయే టట్టున్నాది. ఆణ్ని మంచి సమయంలో పట్టుకుని నచ్చ చెప్పి ఒప్పించాలి. ఇలా నాబంనేదు. ఎలగయినా అప్పన్నగోడి కూతురు—లచ్చి మెళ్ళో పుల్లిగోడి చేత పుస్తి ముడేయించాల! తమ్మినాయుడు ఏదేదో ఆలోచింతూ నింపదంగా రిచ్చా తొక్కుతుంటె- పుల్లిగోడు 'స్పీడు' పెంచీసినాడు.

"పుల్లిగా? కుసింతఆగరా? కల్సిపోదాం! ఆ వూసెత్తన్లే" రిచ్చా ఆపి ఎడంపక్క చేలల్లోకి 'కాలు మడుసుకుంటాకి దిగినాడు తమ్మినాయుడు.

"యెదవది! వయసొచ్చి పడిపోనాది

శబ్దార్థ చంద్రిక



# పసుపుకొమ్ము

## రాయపోలు హేమ

మీద!" తమ్మినాయుడు చెడ్డీ బిగించి రిచ్చా ఎక్కినాడు.

"ఏంతిన్నా పడదు."

"ఏం తిన్నా వేటి?" పుల్లిగోడూ రిచ్చా పోనిచ్చినాడు.

"అంకంపాలెం చిల్లర దుకాణం సావుకారికి సరుకేసికెల్లినాను. ఆ రింట్లో ఇయ్యాల, సత్తెన్నారాయుడి రతం(వ్రతం) ఎంట. పులేరం పెట్టినాయి. తిన్నాను. ఒకటే కడుపునెప్పి"

"ముసల్నాయాలా! గట్టిగా తిన్నేవు. గట్టిగా రిచ్చాతోల్నేవు. మాటలు మాత్రం చెపుతావు" పుల్లిగోడు తమ్మినాయుణ్ని తీసిపారేసినాడు.




"నువ్వు నింపదంగా ఈడ్సుకుంటూ గడానికోపాలి చేలల్లోకి దిగి కడుపునెప్పి దించేసుకుంతు రావోస్! తెల్లారీపాటికి బంగారెడ్డిగూడెం పొలిమేర చేరతావులే! నాకు పనున్నాది. నే పోతా" రిచ్చా రంయ్ మని పోనిచ్చినాడు పుల్లిగోడు.

అంకంపాలెంనుంచి గూడెం మొచ్చే దారంతా దౌను. రిచ్చాలు, సైకిళ్ళు తొక్కక్కర్లేదు. అటంతటయ్యే జారుకుంటూ పోతయ్యి. పుల్లిగోడి రిచ్చా పర్లాంగుమేర నడిచినాదంతే! గొడమం దొకటి రోడ్డు అడ్డేసినాది. పొలాలంటబడి




ప్రఖ్యాతి చెందిన!
ఖటావ్ మిల్లు వారి
★100% పాలియస్టర్ చీరలు..
★ఫుల్‌వాయిల్, ఆఫ్‌వాయిల్ చీరలు
★షర్టింగులు, గ్లాసుకో ధోవతులు
★డ్రస్ మెటీరియల్సు, 2×2 రూబియాలాన్సు
★స్కూలు యూనిఫారంలు...వగైరాలకు
విజయ షోరూమ్
ప్రత్యేక ఖటావ్ మిల్లు వస్త్రముల షోరూమ్
J.D. హాస్పటల్ రోడ్డు,
గవర్నరుపేట ....... విజయవాడ-2.

అందరినీ అలరించే
"జ్యోతిచిత్ర"
చదివి ఆనందించండి!

తెలుగు పుస్తకాలు
కాశీరామేశ్వర మజిలీ కథలు రు. 15/-
గృహ వైద్యదీపిక
280 రోగాలకి రు. 10/-
కొక్కోకము (కామసూత్రాలు) రు. 10/-
అనుభవవైద్యం అన్నిరోగాలకి రు. 20/-
వర్తక మర్మాలు
(కుటీర పరిశ్రమలు) రు. !5/-
టైలరింగ్ బుక్ (బొమ్మలతో) రు. 15/-
4 పుస్తకములకు పోస్టేజి ఉచితం.
ఉషా బుక్ సెంటర్,
గాంధీనగర్. తాడేపల్లిగూడెం-1 (A.P.)

పచ్చమేత మేసిన 'గేదలు' కదల్నేకుంటు న్నాయి. ఆపని మళ్ళేస్తున్న ముసిలోడు ఈరన్న. కాళ్ళీడ్చుకుంటు నడుస్తున్నాడు. రోడ్డుమీద నడిచేవోళ్లు రిచ్చాలోళ్ళు ఎంత కష్టపడినా ఆడికేటీ నెక్కనేదు. మళ్ళా మాటాడితే నోరులేని జీవాలు– ఆటికేం తెల్సు" అంటాడు.

రిచ్చా నిలిపి ఆడిచేతిలో కర్రలాక్కుని గొడ్డని మళ్ళించి రిచ్చా ఎక్కినాడు పుల్లిగోడు.

అర పర్లాంగొచ్చినాడో లేదో! ఆడి స్పీడుకి మళ్ళీ అడ్డు తగిలినాది. బారెడు పొడుగున్న పచ్చగడ్డిమోపు నెత్తికడ్డంగా పెట్టుకుని రోడ్డుమధ్యగా నడుస్తున్నాది ఓ బామ!

మళ్ళీ ఇదొగ్గొడవ! పెదపెద్ద గడ్డి మోపు లెత్తుకుని రోడ్డునట్టనడుంగా నడుస్తారూ! పొరబాట్న కూసింత దెబ్బతగిల్నాదంతె శోకాలెట్టి ఏడ్చేస్తారు" విసుక్కున్నాడు పుల్లిగోడు.

"ఏయ్! బుల్లీ! రిచ్చాకి బేకుల్నేవు. పక్కమ్మటే ఎల్లు! తగిల్నాదంతే నా పూచీలేదు"....

బుల్లివిన్నేదు. పక్కకు తప్పుకోనూ లేదు. రిచ్చాబేకులు పణ్నేదు. కాని గడ్డి మోపు రోడ్డు కడ్డంగా పడిపోనాది. దాని మీద ఎల్లికిలా పడ్నాది పుల్లిగోడి మేనమామ కూతురు లచ్చి. గడ్డిగంపల లచ్చి. కలవకళ్ళ లచ్చి. ఎర్రబుగ్గల లచ్చి.

"ఓర్నిజిమ్మడ! నీ పొగరు పోడి చెయ్య! సచ్చినోడా".... తిట్టినతిట్టు తిట్టకుండా గంటసేపు తిట్టగల్దు లచ్చి. కాని తిట్టనేదు. ఎందుకంటే తన్నలాగ రోడ్డు మీనడగొట్టేసినోడు మరెవడోకాదు. సొయానా తన బావయ్య. నూకాలమ్మతల్లి సల్లగా సూత్తే తనక్కాబోయే మొగుడు.

గుడ్లప్పగించి కోపంగా చూసినాది లచ్చి. గడ్డిమోపు మీద అట్నుంచి టు దొల్లినాది. లచ్చి దాని బుంగమూతి చూసినాక పేణం కుదుటపడినాది పుల్లిగోడికి "గాండ్ల గంగాలమ్మనిపశగొట్టేస్తానేటి" అని బయపడిపోనాడు.

దాన్సిగదరగ! దానిగ్గాని కుసింతదెబ్బ తగిల్నాదంటే యిక జూస్కో! బూతుల పంచాంగం యిడేస్తాది. కాశీలో గాడిద కూసినా ఆపదు. అదురుష్టం బాగుండి లచ్చి అయిపోనాది. బతికిపోయేను.

"ఏయ్ కుంటిదానా! బూమికి జాన్డున్నావు. నీకంటె మూరెడెత్తున్న గడ్డిమోపెత్తుకుని రోడ్డు కడ్డం పడ్డావు" రిచ్చా ఆపి పైమీద కండవాదీసి తలకిచుట్టి లచ్చిని లెగనెత్తుదామని నాలుగడుగులు ముందుకేసినాడు పుల్లిగోడు.

"లెగేస్! కుంటీ! లే! మోపెత్తుతాను...."

లచ్చి లేవనేదు. మోపులోంచి మాంచి పసరుమీదున్న గడ్డిపరక లాగి ముని పంటితో కొరుకుతూ పుల్లిగోడి కళ్ళల్లో కళ్ళు పోనిచ్చినాది.

"మాటలు జాగర్తగా రానియ్. నాను కుంటిదాన్నయితే నువు గుడ్డోడివా? మడిసంత మడిసిని పడగొట్టేసినావు. కళ్ళు పోనాయా?"

గడ్డిమోపుమీద ఆ కొసనుంచి. ఈ కొసకి దొల్లుతూ 'నెగదియ్య'మని చెయ్యం దించినాది లచ్చి. పుల్లిగోడింకేటి చెయ్యనేక లచ్చిన్నెగ దియ్యటాకి చెయ్యి పట్టుకున్నాడు.

"దీన్సిగదరగ! ఏ మూర్తాన అంకం పాళెం బయల్దేరినాదోకాని దారిపొడుగునా అడ్డంకులే ఇయ్యాల".... సణుక్కుంటూ బలంగా లచ్చిని పైకి నాగుదామనుకుంతన్నాడు పుల్లిగోడు. అంతే ఆడి చేతిలో లచ్చిచెయ్యిపడగానే 'జివ్వు'మని ఆణ్నెదో కరంటు నాగేసినాది. దబేల్న ఆడుకూడా గడ్డిమోపుమీద పడ్నాడు.

పుల్లిగోడి పలక దేరిన 'చాతీ' పలక బారిన జాంకాయలాగున్న లచ్చిదాని గుండెలకి 'డీ' కొట్నాది. ఆ సెణంలో ఆడి కేటో ఐనాది. దారి కడ్డంగా గడ్డిమోపు ఆ మోపుమీనఆడిమరదలు లచ్చి. ఆడిచేతిలో దానిచెయ్యి. దాని దొండపండు పెదాలు. దాని కలవకళ్ళు....అబ్బ

పుల్లిగోడికళ్ళు గిర్రున తిరిగిపోనాయి చేతులు కాళ్ళు పట్లు జారిపోయినట్లయిపోనాయి. గుబుక్కున తమాయించుకుని లేచి నిలబడ్నాడు. తలపాగా చుట్టిన తువాల యిప్పి వొంటిమీదున్న గడ్డిపరకలు దులిపేసుకున్నాడు.

"నా యాల్దానా! బనేను పాడుజేసినావే!"....లచ్చికేసి కోపంగా చూడాలనుకున్నాడు. లచ్చి గడ్డిమోపుమీద ఎలకెలా పడుకున్నాది. రాణీగార్నాగ కిలకిల నవ్వినాది.

"పెద్ద మొనగోడివి" కుంటిదాన్ని పడగొట్టేసినావు. చూడు కుంటిదాన్నయినా తాడిచెట్టులాటోణ్ని - నిన్నెలాగ పడగొట్టేసినానో...."

గొప్పయిపోతూ గడ్డిపరక కొరికినాది లచ్చి.

"వాగుడు మాని లెగేస్" గదమాయించినాడు పుల్లిగోడు లచ్చిని.

"నోరుమూసుకుని లచ్చివి లెగడి

యేస్" తమ్మినాయుడి గొంతు ఎనకా లనుంచి ఇనిపించినాది.

"కుంటిదాన్నివడగొట్టేసి పారెల్లిపోదా మనుకుంటన్నావేటల్లుడూ! ఆ పప్పు లుడ కవ్ ...."

పుల్లిగోడు యెనక్కి తిరిగి చూసినాడు. తమ్మినాయుడు కొంటెనవ్వులు నవ్వుతూ రిచ్చా ఆపి నిలబడ్నాడు.

గడ్డి మోపుమీద దొల్లుతున్న లచ్చినీ. గడ్డిపరకలు వొంటిమీదనుంచి దులుపు కుంటున్న తనని చూస్తూ తమ్మినాయు డలాగ నవ్వుతుంటె పుల్లిగోడికి సిగ్గు ముంచుకొచ్చేసినాది.

"సూడు మావా! నీ కూతురు! కుంటి దయితే అయినాది. నన్నే పడగొట్టేసి నాది...."

ఈపాలి లచ్చి పుల్లిగోడి చెయ్యందు కుని లెగిసినాది. చెదరిపోయిన గడ్డిపరకలు పోగుజేసి మోపులో దోపినాది. మోపు నెత్తిమీదికెత్తమన్నట్లు పుల్లిగోడికేసి చూసినాది.

"ఒరేయల్లుడూ .... దాన్ని నువ్వ.... నిన్నదీ.... ఎవళ్ళైవళ్ళు పడగొట్టుకున్నా కానీ.... పచ్చుతం నువ్వ దాన్ని రిచ్చా యెక్కించుకుని.... దాని గడ్డి మోపు రిచ్చాలో యేసుకుని.... అదెక్కడికి తీసు కెళ్ళమంటాదో.... అక్కడికి తీసికెళ్ళు.."

తనపాటికి తను తుని తగువు చెప్పేసి.. ఇంకాళ్ళిష్టమొచ్చినట్లు ఆళ్ళని పడనిమ్మని రిచ్చా గబగబ పోనిచ్చేసినాడు నాయుడు జానపద సినీమాల్లో జోడు గుర్రాలసారటు మీద అత్తారింటికెడుతున్న రాజుగారి కూతుర్నాగా లచ్చి పుల్లిగోడి రిచ్చాలో కూచున్నాది. కూచుని రోడ్డుకి రెండేపులా ఉన్న షచ్చటి పుగతోటల్ని చూసినాది. ఆకాశంలో ఎగురుతున్న పచ్చుల్ని చూసి నాది. రిచ్చా తొక్కుతున్న 'పుల్లిగోడు బావయ్య' ఎకరంనర ఈపు జూసినాది. యేండిలు బారుపిడికిట్లో బిగించగా నరాలు దేరిన ఆడి జబ్బలకండరాలు చూసినాది.

"అబ్బ! బావయ్యచ్చంగా ఎన్టీరామా రావునా గున్నాడు" అనుకున్నాది. "ఇంతో టందగాడు నన్నెందుకు చేసుకుంటాడు" ఉస్సురని నిట్టూర్చినాది. "నాను కుంటి దాన్నిగందా" లచ్చి దానిమీద అదే జాలి వడిపోనాది.

"ఏటి! కుంటిదాన్నయితే మాత్రం నా మనసు కేటయినా కుంటున్నాదేటి...." మనసులోనే లోకాన్ని తిట్టేసుకున్నాది లచ్చి.

రిచ్చాదు గొవర్నమెంటు డాక్టరుగా ఇల్లొచ్చినాది. లచ్చి రిచ్చాదిగి గడ్డిమోపు డాక్టరుగారి గేద ముందదేసినాది. అమ్మ





ఏది ధర్మం ఏది న్యాయం?

50 ఫోటోలతో వెండితెర నవల వెలువడింది. వెల రు. 5.00
ముళ్ళపూడి వెంకటరమణ మాటలతో శ్రీరమణ నవలీకరణ.
పుస్తకం ఖరీదు ముందుగా ఎం.ఓ. ద్వారా పంపితే పోస్టు ఖర్చులకు (రు.1-00) వి.పి. పోస్టులో పంపగలము.

'సీతాకోక చిలక' వెండితెర నవల వెల రు. 4-00

నవోదయ పబ్లిషర్స్ విజయవాడ-2








## ఋణం

వ్యాపారాభివృద్ధి కోసం ఆకర్షణీయమైన షరతులమీద భవనం, వ్యాపారం, షాపులు, భూములు, థియేటర్లు, లిమిటెడ్ కంపెనీలు, పరిశ్రమలు వగైరాలపై రు. 20,000 లేక ఆపైన ఋణం లభించును.
వ్రాయండి లేదా సంప్రదించండి. ఫోన్ : 395126

**SUPREME CORPORATION (BANKERS)**
F-15, "EVEREST" 7th Floor, Near Famous cine laboratory, Tardeo Road, BOMBAY-400 034.

ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో.

సినీ తారలు
శ్రీదేవి, సుజాత, జయసుధ, జయప్రదల ఫొటోల సెట్టు 5 రూ. ఏయన్నార్, ఎన్టీఆర్, శోభన్‌బాబు, కృష్ణ, కృష్ణంరాజుల ఫొటోల సెట్టు 6 రూ. తెలుగు, హిందీ తారల అడ్రసులు (ఫోను నంబర్లతో సహా) గల పుస్తకం 2 రూ. ఎం.ఓ. చేయండి!
వై. కె. మూర్తి
దాసరివారివీధి. విజయవాడ-2



నెలకు రూ. 1,000/-లు
సంపాదించండి
ఫొటోగ్రఫీ టీచర్ 10/-. ఎలక్ట్రిక్ గైడ్ 10/- టైలరింగ్ & కటింగ్ 10/-. మెడికల్ సెక్స్ గైడ్ 10/-. 88 ఛాయాచిత్రములతో వైవాహిక జీవితం 100 ఛాయాచిత్రములతో 10/-. 300 కాటేజీ ఇండస్ట్రీ గైడ్ 20/-. రేడియో గైడ్ 10/-. సచిత్ర కోకశాస్త్ర 10/- పోస్టేజి 1-50 అదనం.
INTERNATIONAL BOOK Co,
Aligarh 25 (U.P.)



"ఇమీస్"®
మాదీ ఫల రసాయనం


శాస్త్రీయమైనది - గుణవంతమైనది
పైత్యము, అజీర్ణము, వికారం మొదలైనవి తగ్గించును.
గర్భిణీ స్త్రీలకు మంచిది
తయారీ:
ఇండియన్ మెడిసిన్ ఇండస్ట్రీస్.
520004
Phones: 7318 76878, 62108



దీర్ఘవ్యాధులకు ఉత్తమ వైద్యం
దురభ్యాసములకు లోనై, దాంపత్యసౌఖ్యం పొందలేనివార్కి హెర్నియా, చర్మవ్యాధులకు సోష్టు ద్వారా వరిబీజం(బుడ్డ) ఇస్నోఫిలియా ఉబ్బసం (దమ్ము) జీర్ణాశయ(గ్యాస్ట్రిక్) మూత్ర, స్త్రీల వ్యాధులకు ఆపరేషన్ లేకుండా చికిత్స చేయబడును. -రండి
డా॥ దేవర
...పేట. గుంటూరు. A.P.


గారిచ్చిన డబ్బులు రొంటిన్దోపుకుని మళ్లీ వచ్చి రిచ్చా ఎక్కినాది.

పుల్లిగోడు సినీమా వీరోయిన్ని రిచ్చాలో కూచోబెట్టుకున్నంత గొప్పయిపోతూ లచ్చిని ఆళ్ళ గుడిసిముందు దింపినాడు. తొలాట కెళ్ళే జనాల బేరాలు పోతాయని సెంటర్నోకి పారెల్లి పోనాడు.

ఆడి మనసు మనసులా లేదు. రాజమండ్రీ బజార్నాగున్నాది. ఏదో నాగయిపోనాడు. నిలబడ్డచోట నిలబడ్నేక పోనాడు. ఏదో ఆలోచించాలని పయత్నం. ఏటీ ఆలోచించనేక పోవటం.

ఆరున్నరకి ఓ పడుచుజంట రాజేస్పరీ టాకీసు కాడికి బేరమడిగినారు. ఎక్కించుకుని రిచ్చా తొక్కుతున్నాడే కాని 'రిచ్చా' తిన్నగా రాజేస్పరీ టాకీసు కెడుతోందో, లచ్మీటాకీసు కెడుతోందో ఆడికేతెల్నేదు.

పైగా అప్పటికే బాగా చీకటిపడిపోనాదేమో- ఆ పడుచుజంట రిచ్చాలో కూచుని చేసిన అడావుడికి ఆడికి నసాళం అంటేసినాది. ఆళ్ళ ఇకయికలూ. పకపకలూ.... ఒకళ్ళల్లో ఒకళ్ళు ఒదిగిపోటాలూ.... సెప్పటాకీల్లే కుంటుంది. రిచ్చా దిగి ఆరిల్లా డబ్బులియ్యగానే 'రంయ్'మని దూకుడుగా గుడిసేపు మళ్ళినాడు.

ఇంటికాడ ఆళ్ళమ్మ సోమాలమ్మలేదు. రెండు రోజుల కితం కవలపిల్లల్ని కన్న దాని చెల్లెలు చిట్టెమ్మని సూట్టాకి కొయ్యలగూడెం మెళ్ళినాది. గుడిసికి తాళం వెట్టి పుల్లిగోడు రాగానే ఇమ్మని తమ్మినాయుడికిచ్చినాది. తాళం తీసినాడు పుల్లిగోడు. "అన్నంకూడా వొండుకోవాలేటీ" ఇసుక్కున్నాడు. అక్కర్నేదు సోమాలమ్మ ఈ పూటకి వొండేసినాది. గుడిసిముందల ఇటకల పొయ్యిమీద కుండిడు ఎణ్ణీళ్ళుకూడా మరిగించి మరీ యెళ్ళినాది. తువ్వాలు కట్టుకునిఉడుకునీళ్ళ స్తానం చేసినాడు. చాకింటి లుంగీ—మాంచి ఎఱ్ఱపువ్వుల్ది టంకుపెట్లోంచి తీసి కట్టినాడు. జబ్బల బనీను తొడిగినాడు గుబురు జుత్తు సున్నగా దువ్వినాడు. బువ్వ తిందామని గిన్నె మూతతీసినాడు. తళుక్కున ఆలోచన తట్నాది. గుడిసి బయటకొచ్చినాడు.

"సాపాటయ్యిందేటల్లుడూ!"

ఛస్! రామేస్పరం ఎల్లినా శనేస్పరం తప్పదు. తీరుబడిగా చుట్ట కాలుస్తూ గుడిసెముందు నులకమంచం మీద తొంగున్న తమ్మినాయుడుగోడికి పుల్లిగోడి యివరాలన్నీ కావాల

"ఈడి పీడెప్పుడొదుల్తాదో" మనసులోనే ఆణ్ని తిట్టుకున్నాడు పుల్లిగోడు. పైకి మాత్రం....

"అవనేదు మావా! కూరేటీ నేదు. లచ్చివడిగితే ఏదన్నా కూరేస్తాదేమోనని...."

"ఎల్లెల్లు: కూరేంకర్మం. కూడే పెట్టుద్ది" ఎకిలిగానవ్వి చుట్ట అడ్డపుగబిగించాడు తమ్మినాయుడు.

"నోర్ముయ్యేస్".... గోముగా ఆణ్ని కసిరి లచ్చి గుడిసిలోకి దూర్నాడు పుల్లిగోడు. నడి మంచంమీద కూచుని అరికెన్లాంత రెలుగులో అద్దంలోఅందం సూసుకుంటున్నాది లచ్చి.

"అబ్బోసి. అందం! సినీమాటార్లాగున్నావులె."

పుల్లిగోడి గొంతిని ఉలికిపణ్నాది లచ్చి. అంత కితందాకా ఆణ్నే తలచుకుంటూ ఉన్నాదేమో.... అటాత్తుగా ఆడెదురుగా నిలబడగానే లచ్చి సిగ్గుతో ముడుసుకుపోనాది.

"ఏటిలాగ వూడిపడ్నావు."

"ఏటీ నేదు. మరదలు పిల్ల ఒక్కర్తే వున్నాది గందా! తోడుందామని."

"అబ్బొ! పేను"

.పూరీలా నవ్వినాది లచ్చి. పుల్లిగోడూ నవ్వినాడు.

"అది కాదే! అన్నంలోకి పచ్చడితప్ప కూరేటీ చెయ్యనేదు మా యమ్మ. మీ బాబుకోసం నువు మాంసం కూరేదయినా వండినావేమో! వుంటే యేస్తావనొచ్చినాను...."

"మా బాబు కూడా మీ యమ్మతోటే కొయ్యలగూడె మెళ్ళినాడు. నానొక్కర్తినీ ఏటీ వొండుకోనేదు. నీక్కావాలంటే సెణంలో వొండుతా కూచో."

మంచం చూపించినాది లచ్చి. కూచున్నాడు పుల్లిగోడు. పొయ్యంటించినాది. కోడిగుడ్డు కొట్టి గ్లాసులో పోసినాది. ఉల్లిపాయ ముక్కలు కోసినాది. పచ్చిమిరపకాయ ముక్కలు కోసినాది. ఉప్పు మిరపొప్పొడి కలిపించి. నిమసంలో పెనంమీద చుయ్‌మనిపించింది.

గుడ్లప్పజెప్పి దానికేసే జూసినాడు పుల్లిగోడు. సెంద్రుణ్నాగున్నాది దాని మొగం ఆకాశంలో నచ్చింత్రాలు పుటికి ముక్కుకి పుడకలాగ, చెవులకి దుద్దుల్లాగా పెట్టుకున్నట్టు మెరిసిపోతన్నాయి దాని ముక్కుపుడక, దుద్దులూను, తియ్యనీటి చెర్లో తిరుగాడుతున్న రెండు పెద్ద పెద్ద గండుమీనుల్లాగున్నాయి దాని కళ్ళు. సున్నగా పిటపిట్లాడుతున్న దాని బొంగరాల బుగ్గలు పుల్లిగోడికి మత్తెక్కించేసినాయి.

[illegible] దాని దగ్గరసా [illegible]నాడు. అట్టు తిరగేస్తున్నాది లచ్చి. దాని [illegible]

కింక ఆడిచేతులు పోనిచ్చి పైకి లేపినాడు. దాని ఎర్రపెదాలమీద ముద్దులవోన కురిపించినాడు. ఏటో గాలిలో తేలిపోయినట్లున్నాది ఆడిమనసు. గట్టిగా ఆడి రెండు జబ్బలమధ్య దాన్ని బందించేసి నులక మంచం కాడికి నడిపించినాడు. పుల్లిగోడికిది కొత్త అనుబవం కాదు. కాని మునపటి సంగతంతా చిలకకొట్టుడేపారం. ఆడిమీద మోజుపడిన ఆడోళ్ళు....ఆడికంటె వయసులో పెద్దోళ్ళని చాలామందిని చూసినాడు.

కాని లచ్చి గొడవేరు. ఈగలు మునరని మడత కాజా....దీన్ని మనువాడేవాల.. ఒగ్గేకూడదు.

ఆ చీకట్లో లచ్చిశరీరం సొంతం చేసీసుకున్నాడు పుల్లిగోడు. అల్లప్పుడెప్పుడో తూరుపునుంచీ యూరు మట్టిపన్లమీ దొచ్చీసీటప్పుడు ఆ యిసాకపట్నం సత్తరువులో ఆగిన్నాటి రాత్తిరి ఆ పురాణం పంతులు చెపుతూంటే యిన్నా గుర్తు.... పెణయమంటే.... పేమ. పణవమంటే అదేదో శంకనాదం నాటిది.... ఆ రెండో దానొల్ల ఈ పెపంచకం మొదలయినాదంత. ఆ మొదటి దానొల్ల నడుస్తున్నాదంత.


పేదోళ్ళకూక్కుడా పెణయం వుంటాది. కుంటోళ్ళకి మనసుకుంటిగా వుంటాదా! పరుగులెట్టేస్తాది. పుల్లిగోడి చేతుల్లోనలిగిపోతున్న కుంటిలచ్చి మనసు సొరగంలో పరుగులెట్టీసినాది. దానికి సాయం గుడిసికి అటావతల టెలిపోను స్తంబంలోంచి ఏదో నాదం. పణవం కాబోలు మరి. ఇనిపించినాది లచ్చికి. ఉలిక్కిపణ్నాది. "బావయ్యా! నాకు బయంగా ఉన్నాది. నాను కుంటిదాన్నిగందా! నన్ను మనువాడతావా".... అరికెన్లాంతరు గుడ్డెల్తుర్లో లచ్చి కళ్ళమ్మటి జొటజొటానీళ్ళుకారడం చూసినాడు పుల్లిగోడు. కరిగిపోనాడు. దాన్ని గట్టిగా పట్టేసుకుని గుండెల్లోదాచీసుకున్నాడు.

"లచ్చీ! నువునేకపోతే నేనసలు బతకలేను. రేపు మాయమ్మ.మీ బాబు వూర్నించి రాగానే మాటాడి మూర్తాలెట్టెం చెయ్యమంతను. దైర్నంగా నిద్దరో! తియ్యగా కలకాసీ"....

లచ్చికి దైర్నం చెప్పి గుడిసి బయటకొచ్చినాడు పుల్లిగోడు.

నింపదంగా లెగిసి కోక సరిగా కట్టుకున్నాది లచ్చి. మాడిపోయిన అట్టుతో పాటు పెనం దింపి పొయ్యార్పేసినాది. దుప్పటి ముసుగుదన్ని తొంగున్నాది. నిద్దరొచ్నేదు. కమ్మగా కలొస్తే బాగుణ్ను.


రూపానికి రూపం-గుణానికి గుణం!




ఫిలిప్స్
వేలియంట్ 4 బ్యాండ్లు
• వుడ్ ఫాయిల్ ప్రింటెడ్ గ్రిల్
• స్లైడ్ కంట్రోల్స్
• క్రోమ్ పుష్ బటన్లు
• మలభంగా కరెంటుకు మార్చుకోవచ్చు
రూ. 615

ఆడియోవిజన్, ప్రకాశం రోడ్. విజయవాడ–2. ఫోన్ : 76369. Ganesh



ప్రతి నెలలో 8 మరియు 23 తేదీలలో

భాగ్యలక్ష్మి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లాటరీ

3 మొదటి బహుమతులు
రూ.1,00,000
ఒక్కొక్కటి

మొత్తము బహుమతుల విలువ: రూ. 6,00,000

బహుమతుల మొత్తము : 33,504

3 సిరీసులకు చేర్చి:

| | | | |
|---|---|---|---|
| 3 మొదటి బహుమతులు | రూ. | 1,00,000/- | ఒక్కొక్కటి |
| 3 రెండవ బహుమతులు | రూ. | 15,000/- | ఒక్కొక్కటి |
| 3 మూడవ బహుమతులు | రూ. | 5,000/- | ఒక్కొక్కటి |
| 15 నాల్గవ బహుమతులు | రూ. | 1,000/- | ఒక్కొక్కటి |
| 30 ఐదవ బహుమతులు | రూ. | 500/- | ఒక్కొక్కటి |
| 150 ఆరవ బహుమతులు | రూ. | 100/- | ఒక్కొక్కటి |
| 300 ఏడవ బహుమతులు | రూ. | 50/- | ఒక్కొక్కటి |
| 3,000 ఎనిమిదవ బహుమతులు | రూ. | 10/- | ఒక్కొక్కటి |
| 30,000 తొమ్మిదవ బహుమతులు | రూ. | 5/- | ఒక్కొక్కటి |

త్వరపడండి! నేడే మీ టికెట్ కొనండి

టికెట్ ఖరీదు రు.1/-

ఎం.వి.యస్.ప్రసాదరావు I.A.S.,
డైరెక్టర్ ఆఫ్ స్టేట్ లాటరీస్. అండ్
డైరెక్టర్ ఆఫ్ స్మాల్ సేవింగ్స్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము.
10-495/2/1, ఎ.సి.గార్డ్స్. హైదరాబాద్-500 004.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లాటరీలు

ADP/T/8120

'పూలరంగడు' సినీమాలో జమున-నాగేస్స్రావులాగా, తను తన బావయ్యదూ యెట్టు పాడుకుంటున్నట్టు కలొస్తే బాగుణ్ను.

అసలు నిద్దరే పట్నేదూ ఎలాగో వున్నాది. గొప్ప తియ్యగా వున్నది. చీరమీను- చింతచిగురు ఇగురేసుకుని సన్నబియ్యం కూట్లో కలిపి తిన్నట్లున్నాది. మజ్జిగన్నంలో మాగాయి పేడు నంజుకున్నట్లున్నది. ఆయిగా...., కమ్మగా.... ఏటేటో ఆలోచింతూ - కమ్మటి కలకోసం ఎదురు చూసి చూసి తెలతెల్లారుతుండగా కునికినాది లచ్చి.

కలయితే కాసినాది. కలలో పుల్లిగోడి తల్లి సోమాలమ్మ బావయ్యతో దాని పెళ్ళి వాల్లకాదని పట్టుబట్టినాది. "పొట్టికాలొకటి, పొడుగుకాలొకటి యేసుకుని పుట్టినపుట్టుసొట్టదాన్ని చేసుకుంతె రేపు తన మనవలు కూడా సొట్టాళ్ళే పుడతారని దెబ్బలాడినాది. తన కొడుకు గొప్ప అందగాడనీ. ఆడికి పిల్లనిస్తామనీ – అరెకరం పొలం కూడా ఇస్తామనీ జనాలొచ్చి పడిపోతుంతె. సొట్టదాన్నెలా చేసుకోవాలని పోట్లాడినాది.

బెదిరిపోతూ నిద్ర లేచినాది లచ్చి. అంతా బెసు! 'అమ్మయ్య' అనుకున్నాది.

కాని అంతకంటె గోరమయిన పెమాదం ఒకటి జరిగిపోనాది. లచ్చి గుడిసిలోంచి బయటపడ్డాక బువ్వకూడా తినకుండా మట్టగిడసల పులుసు రుచి నెమరేసుకుంతు మంచంమీన తొంగున్న పుల్లిగోణ్ని గొల్లగూడెం సావుకారుగోరు లేపినారు, అరిజెంటుగా ఆరి వూరెల్లి నాలుగు చింతపండు బుట్టలు సంత టయానికి రిచ్చాలో యేసి తేవాలని గొడవ చేసినారు.

సీకటింకా యిడ్నేదు. చలి గజగజలాడించేస్తున్నాది. పుల్లిగోడి కసలు నెగబుద్ది పుట్నేదు. అయినా నెగిచినాడు. ఆడి మనసులో ఒకటే ఆలోచన: లచ్చి నెలాగయిల పెళ్ళాడేవాల. కళ్ళు నులుంకుంటూ రిచ్చాయేసుకునిగొల్లగూడెం ఎల్లిపోనాడు.

సావుకారిగోరి చింతపండు బుట్టలు సంతలో దించేసి ఆరిచ్చినడబ్బులు బనీను జేబులో యేసుకుని సరదాగా రిచ్చా తొక్కుకుంటూ సెంటర్లోఉన్నా హైక్లాసువోటేల్లో కాపీతాగి, టిఫిను తిందామని బయల్దేరినాడు.

బాగా పొద్దెక్కిపోనాది. సంతజనం కిటకిట్లాడుతున్నారు. ఎండుచేపల దుకాణాల మీదనించి ఏటమాంసం కొట్లమీదగా రాజేస్సరీటాకీసు దాటి గంగాలమ్మగుడేపు తిరిగినాడు పుల్లిగాడు. సరింగా గుడు ముంగటకొచ్చినాడు, ఆ పేపునుంచి అశ్వారావు పేట బస్సొత్తున్నాది. ఇటేపు నుంచి బిమారం బస్సు. యెనకనించి దొరమామిడి కారూ. రిచ్చా సందులోకి తిప్పుదామను కుంటున్నాడు పుల్లిగోడు. అంతే. ఎవడో ఏడెనిమిదేళ్ళ గుంటడు బడికెళ్ళేవోడు, మూడు బస్సులు మూడేపుల్నుంచొస్తుంటె ఏటెల్లాలో తెలియక రోడ్డు మద్యంగా నిలబడి బితుకు బితుకు చూస్తా పుల్లిగోడి కంటపడినాడు. చటాల్న రిచ్చా అటేపు తిప్పి గుంటడి రెక్కపట్టుకొని ఒక్క నాగు నాగినాడు పుల్లిగోడు. ఆ ఊపులో ఆడిరిచ్చా గంగాలమ్మ తల్లిగుడి గుమ్మాని కొట్టుకున్నాది. గుంటడు తప్పించుకుపోనాడు. కాని దెబ్బెయికేజీల బరువున్న పుల్లిగోడి శరీరం రిచ్చా ఊపులో మెట్లమీద అదాటుగా పడ్నాది, ఆడి తల ఆ యమ్మ గుడి చీడీకి కొట్టుకున్నాది.

అంతే! తల దిమ్మెక్కిపోనాది ఆడికి. గుడ్లు తిరిగిపోనాయి. కళ్ళ ముందేటీ కనపట్టంనేదు. గొంతులోంచి మాట రాటంనేదు. అంతా చీకటి చీకటయిపోనాది.

ఇక మరి ఆ చీకటి ఆడి బతుకులో పర్మనెంటయిపోనాది. ఆడి బుర్రకాయలో నరాలు దెబ్బ తిన్నాయి. రెండు కళ్ళు సూపు నేకండా పోనాయి.

లబోదిబోమని గుండె బాదుకుంటు "ఊర్నించి వొచ్చిన సోమాలమ్మ. అప్పన్న పుల్లిగోణ్ని జావిన్ పేపిన అమెరిక నాస్పటలేపు పరుగెట్నారు.

లచ్చి కేడుపు రానేదు. రాయినాగయిపోనాది. దాని మనసులో యేటనుకున్నాదో మరి పసుపుకొమ్ము, పచ్చతాడు పట్టుకొని ఆస్పటాలుకి పొలొచ్చేసినాది.

తన బావయ్య.

తనకి పేమలోకం చూపించిన తన పుల్లిగోడు బావ. ఆణ్నే కుంద తన బతుక్కి అరదంనేదు. చేస్తే ఆడితోనే కాపరం చెయ్యాల. కంటే.... ఆ బావల్దిరిన మొనగోడికే సంతానం కనాల.

"బావయ్యా... కట్టు నా మెళ్ళో పసుపుకొమ్ము" ....పుల్లిగోడి సూపులేని కళ్ళల్లో నీటి పంపు లెగజిమ్మినాయి.

ఎవరెంత వొద్దన్నా ఇన్నేదు లచ్చి. పుల్లిగోడి చేత పుస్తి ముడేయించిసుకున్నాది.

దాని మనసు అందమయిన నక్కపెల్లి బొమ్మ- ఆడి మనసు బిళవరి అద్దం. ఆళ్ళిద్దరి మాట వొకటి. ఆళ్ళిద్దరి బతుకు వొకటి. ఆస్పటాళ్ళంట తిరిగి నాబంనేదని తెల్సుకున్నాడు పుల్లిగోడు. చిన్నప్పుడెప్పుడో సరదాకి నేర్చుకున్న ఎదురుపేళ్ళ బుట్టలల్లేవురితి ఆడినో కాపుకాసినాది. తాటిరేకుల్తో, ఈతాకుల్తో, ఎదురుపేళ్ళతో రకరకాల బుట్టలల్లుతాడు, ఆడిచేతులకికళ్ళున్నట్లున్నాయి. చాలా అందమయిన డిజేనుల్లో అల్లుతాడు. లచ్చి ఆటిని మారకట్లుకెసి సొమ్ముచేసుకొస్తాది. అది గడ్డిమోపు లేపారం మానేసినాది, ఆళ్ళత్త సోమాలమ్మ పెళ్ళప్పుడు పెట్టిన బంగారపు "పుల్సేరునాను" అమ్మేసి— చిన్న చిల్లరకొట్టు ఆళ్ళరుగుమీనే పెట్టినాది. మనిషి మాంచి కరాకండీ మూలాన యేపారం బాగానే వున్నాది. ఆళ్ళకిద్దరు పిల్లలు- ఆడ, మగ! ఆళ్ళమ్మ కుంటీ రానేదు, ఆళ్ళ బాబు గుడ్డీ రానేదాళ్ళకి. ఆళ్ళిద్దరి అందం, బలం పుణికి పుచ్చుకున్నారు. కార్పొరేషను బడికెళ్ళి సదుంకుంటున్నారు.

సోమాలమ్మ కొడుక్కి ఇంత పెమాదం జరిగినాకని మనేదితో మంచం పట్టి సచ్చిపోనాది. అప్పన్న మాత్రం కూతురు, అల్లుడు ఆలనా పాలనా చూసుకుంటు. మనవల్తో దొంగ దొబూచులాడుకుంటు ఆయిగా వున్నాడు. ●

